# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు




ఎన్నికలకు సహకరించిన వారికి

## ధన్యవాదాలు

- రాష్ట్ర ఎన్నికల అధికారి రాణి కుముదిని

2 లో


సంపుటి : 01 | సంచిక : 93 | వరంగల్ | శనివారం, 20 డిసెంబర్ 2025 | పేజీలు : 02


# కలెక్టర్, ఉన్నతాధికారులతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్



**పాలకుర్తి వాణి, జనగామ :** జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ, తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో వరదలు, పరిశ్రమల ప్రమాదాల నివారణపై ఈనెల 22న నిర్వహించు మాక్ ఎక్సర్సైజ్ గురించి శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఎన్ డిఎంఏ (నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ) డైరెక్టర్ సుధీర్ బాల్, తెలంగాణ ఫైర్ సర్వీస్ డైరెక్టర్ నారాయణరావు, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రామకృష్ణారావు మాట్లాడుతూ.. వరదలు, పరిశ్రమల, రహదారుల ప్రమాదాలే కాక వివిధ రకాలుగా జరిగే విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన చర్యలు, ముందు జాగ్రత్తలపై సంబంధిత శాఖల యంత్రాంగానికి పూర్తి అవగాహన ఉండాలన్నారు. వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయడం, వరద నీటిలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించి రిలీఫ్ క్యాంపులలో అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాల్సి ఉంటుందన్నారు. ఈ వీసీకి.. ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, రెవిన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, అగ్నిమాపక, పంచాయతీ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో శ్రీకాంత్ గౌడ్ బోణి

- పాలకుర్తి పంచాయితీ వార్డు సభ్యునిగా ఎన్నిక
- బీజేపీ తరపున పోటీ చేసి విజయం
- శ్రీకాంత్ గెలుపుపై పార్టీ శ్రేణులు హర్షం



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి బిజెపి మండల మాజీ అధ్యక్షుడు కమ్మగాని శ్రీకాంత్ గౌడ్ రాజకీయాల్లో మరో మెట్టు పైకి ఎదిగారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా గెలుపొంది రాజకీయ ఆరంగ్రేటంకు శ్రీకారం పెట్టారు. మండల వ్యాప్తంగా బీజేపీ పార్టీ నుండి తొలిసారిగా పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా గెలుపొంది రాజకీయ రంగ ప్రవేశానికి శ్రీకారం చుట్టారు. ఉన్నతంగా ఎదిగేందుకు బాటలు వేసుకున్నారు. యువకుడు స్థానికంగా, గౌడ సామాజిక వర్గానికి చెందిన శ్రీకాంత్ గౌడ్ తొలిసారిగా ప్రజా ప్రతినిధిగా వార్డు సభ్యునిగా సత్తా చాటారు. పాలక పోరులు గెలుపొంది తన రాజకీయ ప్రవేశానికి అడుగులు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తొలిసారిగా పాలకుర్తి గ్రామపంచాయతీ వార్డు సభ్యునిగా గెలిపించిన వార్డు ప్రజలకు, శ్రేయోభిలాషులకు, రాజకీయాలకతీతంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు సహకరించి, గెలిపించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తాను వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పక నెరవేర్చటంలో కృషి చేస్తానన్నారు. బిజెపి తరఫున తాను పోటీ చేయడం సంతోషంగా ఉందని, పార్టీని పటిష్టంతోపాటు రానున్న రోజుల్లో ఎక్కువమంది గెలిచేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745








# కొడకండ్ల మండలంలో కాంగ్రెస్ ఘన విజయం

## ■ 21 గ్రామపంచాయతీలలో 17 కైవసం

**పాలకుర్తి వాణి, కొడకండ్ల :** గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మొత్తం 21 గ్రామపంచాయతీలకు గాను 17 గ్రామపంచాయతీలను కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగురవేసింది. ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి, బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థులు అతి సునాయాసంగా కైవసం చేసుకున్నారు.ఇందులో మైదం చెరువు తండ గ్రామపంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషం.ఈ విజయానికి ప్రధాన కారణంగా నిబద్ధత, క్రమశిక్షణతో కూడిన రాజకీయ శైలిని అవలంబిస్తున్న మండల పార్టీ అధ్యక్షులు ధారావత్ సురేష్‌నాయక్ ప్రత్యేకంగా నిలిచారు. కేవలం పదిమందితో కూడిన బలమైన టీమ్‌తో మండలంలోని అన్ని గ్రామాల్లో సమన్వయంగా పనిచేసి, 21 గ్రామపంచాయతీలను లక్ష్యంగా పెట్టుకొని చేసిన కృషిలో భాగంగా 17 గ్రామ పంచాయతీలను కైవసం చేసుకోవడం జరిగిందని పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి విజయం సాధించిన అభ్యర్థులను ఫోన్ ద్వారా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ విలేకరుల అడిగిన ప్రశ్నలకు చిట్ చాట్ సమాధానాలు ఇచ్చారు. ఇదే స్ఫూర్తితో వచ్చే ఎంపీటీసీ జెడ్పిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తామని అన్నారు.

## ఎన్నికలకు సహకరించిన వారికి ధన్యవాదాలు

పాలకుర్తి వాణి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల ప్రక్రియ ముగియడంతో.. రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన చేసింది. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు ఎన్నికల కోడ్ ముగిసిందని తెలిపింది. ఎన్నికల నిర్వహణకు సహకరించిన ప్రభుత్వానికి, ఎన్నికల కోడ్ సమర్థంగా అమలు చేసిన అధికారులకు రాణికుముదిని ధన్యావాదాలు తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన ఇద్దరు అధికారులకు ఎక్స్ గ్రేషియా ఇచ్చి ఆదుకుంటామని ఆమె వెల్లడించారు.





## పెండింగ్ బకాయిల వసూళ్లలో విద్యుత్ సిబ్బంది

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ లో శుక్రవారం డివిజన్ పరిధిలోని వివిధ గ్రామాల్లో టిజిఎన్పిడిసిఎల్ (డిఈ) బి.సారయ్య ఆధ్వర్యంలో అధికారులు విద్యుత్ బకాయిల వసూల్ల కేంద్రాల్లో మమ్మరంగా పర్యటించి,విద్యుత్ సిబ్బందికి బకాయిలు రాబట్టే పలు మార్గాలపై సూచనలు చేశారు. శివునిపల్లి విభాగంలోని ఇప్పగూడెం గ్రామంలో పర్యటించిన ఘనపూర్ (డిఈ) బి.సారయ్య సిబ్బందిని ఉద్దేశించి వారు మాట్లాడుతూ డివిజన్ పరిధిలో నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంలో విద్యుత్ సిబ్బంది పాత్ర కీలకమని,డివిజన్ పరిధిలోని ప్రతీ విద్యుత్ అభివృద్ధిలో సమిష్టి కృషితో కంపెనీ పరిధిలోనే మంచి పేరు సంపాదించగలిగామని ఇదే ఉత్సాహంతో మన ముందు ఉన్న లక్ష్యం పేరుకపోయిన బకాయిలు రాబట్టేందుకు ఒక ప్రణాళికతో వెళ్ళాలాన్నారు. వినియోగదారులు విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించాలని,బకాయిలు ఉన్నట్లయితే తక్షణమే చెల్లించి సిబ్బందికి సహకరించాలన్నారు. పర్యటనలో భాగంగా ఘనపూర్ మండల పరిధిలోని మీదికొండ గ్రామంలో (ఏడిఈ) పాల్వాయి రణధీర్ రెడ్డి,ఘనపూర్ (ఏఈ) పి.శంకర్ తో కలిసి బకాయిలపై సమీక్షించారు,పాలకుర్తి రూరల్ పరిధిలోని తొర్రూర్ గ్రామంలోనూ (ఏఈ) బోయిని సత్తయ్య కలెక్షన్ సెంటర్లలో పర్యటించారు,ఈకార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కాంతయ్య,లైన్మెన్లు సాయిబాబు,బైరు వెంకటేశ్వర్లు,అల్లం సదన్,అసిస్టెంట్ లైన్మెన్లు అశోక్,సురేందర్,వెంకటేష్ సిబ్బంది పాల్గొన్నారు.



## మల్లం పల్లి సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామ నూతన సర్పంచ్ గా ఎన్నికైన పోశాల వెంకన్న, నూతనంగా ఎన్నిక వార్డ్ మెంబర్ల బృందానికి జనగామ జిల్లా బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు,మల్లంపల్లి ఎంపీటీసీ పరిధి క్లస్టర్ ఇంచార్జి, గుడికుంట తండా నూతన సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్ జనగామ జిల్లా యువజన నాయకులు లకావత్ వెంకట్ నాయక్, లకావత్ సురేష్ నాయక్ లు కలసి శాలువతో ఘనంగా సత్కరించి, సన్మానించారు.



## వార్డు సభ్యురాలు విజయలక్ష్మికి సన్మానం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి:** పాలకుర్తి మండల గూడూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 7 వ వార్డు అభ్యర్థి విశ్వబ్రాహ్మణ ముద్దు బిడ్డ కొండపర్తి విజయలక్ష్మి విష్ణుమూర్తి 75 ఓట్ల మెజారిటీ తో విజయం సాధించారు. ఈ సందర్భంలో పాలకుర్తి మండల స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శాలువతో ఘనంగా సత్కరించారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**పాలకుర్తి వాణి, స్టేషన్‌ఘన్‌పూర్ :** స్టేషన్ ఘనపూర్ పట్టణ పరిధిలోని 33/11కేవి విద్యుత్ ఉప కేంద్రంలో శనివారం సబ్ స్టేషన్ (మెంటనెన్స్) మరమ్మతులు చేపడుతున్న కారణంగా ఉదయం 09:00 గంటల నుండి 11:00 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని స్టేషన్ఘన్పూర్ విద్యుత్ ఈ ఇ తెలిపారు. వినియోగ దారులు గమనించగలరని అన్నారు.

## పాలకవర్గ సభ్యులకు బబ్బూరి సత్కారం

**పాలకుర్తి వాణి, దేవరుప్పల :** పెద్దమదుర్ గ్రామ నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపాటు బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్. అంకితభావంతో ప్రతిరోజు ప్రజాసేవ చేయాలని ఆయన సభ్యులను కోరారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని తెలియజేశారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341